# భారతీయ జనతా పార్టీ

(సెంట్రల్ ఆఫీస్)

11, అశోక రోడ్, న్యూ ఢిల్లీ – 110001

టెలిఫోన్ నెంబర్: 011-23005700; ఫాక్స్ : 011-23005787

తేదీ: జనవరి 08, 2014

## బీజేపి జాతీయ సంవాద్దాత శ్రీమతి నిర్మలా సీతారామస్ గారి పత్రికా ప్రకటన

బంగ్లాదేశ్ లో హిందూ అల్పసంఖ్యాకుల కూటములపై జరుగుతున్నా హింసను బీజేపి తీవ్ర సంఘటనగా పరిగణిస్తున్నది.

ఒకవైపు బంగ్లాదేశ్ దేశంలోని భద్రతకు సంబంధించిన విషయం దాని అంతర్గత వ్యవహారం అని గుర్తిస్తూ, ఎన్నికల తరువాత చెలరేగిణ హింస అని వస్తున్నా వార్తలు, అంతటితో ముగియలేదు. "ఒక పద్దతి ప్రకారం దాడులు జరిపారు … ఈ దాడుల్లో ఎక్కువ భాగం ఉత్తర భాగంలోని తాకూర్గాం, దక్షిణంగా ఉన్న చిట్టగాంగ్, పశ్చిమంగా ఉన్న జెస్సోర్ జిల్లాలలో అల్ప సంఖ్యాకులు ఆధిక్యతలో ఉన్న గ్రామాలలో జరిగాయి," అని వార్తలు వచ్చాయి. హిందూ మతస్తులపై మొత్తం నాలుగు జిల్లాలలో జరిగిన దాడులను 'అతినీచమైనవిగా' బంగ్లాదేశ్ పత్రికలు అభివర్ణించాయి. ఎన్నికలు జరిగిన తరుణం నుండి వందలాది అల్పసంఖ్యాకుల ఇండ్లను తగులబెట్టారు, దోచుకొన్నారు, అని కూడా తెలిపాయి.

అదేవిధంగా, పాకిస్తాను హిందూ మండలి కూడా అక్కడ హిందూ యువతులను హింసకు, అత్యాచారానికి గురిచేయడం, మత మార్పిడులను వారిపై బలవంతంగా రుద్దడంపై హెచ్చరిక చేసింది. పాకిస్తాను లోని డాన్.కాం అనే వెబ్ సైటులోలోని ఒక వ్యాసం ప్రకారం, హిందూ మత యువతులను బలవంతంగా మత మార్పిడికి లోను చేయడం, ఇతర వివక్షలు, హిందూ దేవాలయాలపై దాడులు లాంటి నేరాల నేపథ్యంలో 3,000 మంది హిందువులు 2012లో భారత దేశానికి పారిపోయారు, అది ముందు సంవత్సరం కంటే మూడవ వంతు ఎక్కువ. ఐ.ఆర్.ఐ.ఎం. – ఐక్య రాజ్య సమితిలోని మానవత వ్యవహారాల సమన్వయ కార్యాలయం యెక్క పత్రిక – అక్కడ హిందూ యువతులను బలాత్కారం చేయడంద్వారా వారిని ఇస్లాం మతానికి మార్చడానికి పాల్పడుతున్నట్టు పేర్కొన్నది. పెరుగుతున్న ఈ వైఖరికి అనుగుణంగా కరాచిలో మాత్రమే హిందూ యువతులపై దాడులు నెలకు 15-20 సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయని, భారత పత్రికల్లో కూడా వార్తలు వచ్చాయి. ఆసియా మానవ హక్కుల సంఘం కూడా ఇటువంటి

వార్తలను విడుదల చేసింది. అది బంగ్లాదేశ్ లో గానీ లేక పాకిస్తానులో గానీ, మన పొరుగు దేశాల్లో అస్థిరత్వం వలన అక్కడ అల్పసంఖ్యాక పౌరులైన  హిందువులను లక్ష్యంగా చేసుకొని హింసకు పాల్పడుతున్నారు.

భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ రాయబారుల ద్వారా చాకచక్యంగా ఈ విషయాలపై తగిన చర్యలు తీసుకోవాలి.

**(ఇంజినీర్ అరుణ్ కుమార్ జైన్)**

*ఆఫీసు సెక్రటరి*